క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులకు సత్కారం



పార్టీ మండల అధ్యక్షులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

నరసన్నపేట: వైఎస్సార్‌సీపీ అభివృద్ధికి బాధ్యతగా పనిచేయాలని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు పార్టీ అధ్యక్షులిగా నూతనంగా నియమించినవారిని ఎమ్మెల్యే శనివారం రాత్రి నరసన్నపేట పార్టీ కార్యాలయంలో సత్కరించి దిశానిర్దేశం చేశారు. లుకలాపు రవి (నరసన్నపేట), కణితి కృష్ణారావు (పోలాకి), కనుసు సీతారాం (జలుమూరు) వరుదు వంశీ కృష్ణ (సారవకోట) మాట్లాడుతూ పార్టీ అప్పగించిన బాధ్యతలను పూర్తిస్థాయిలో నిర్వహిస్తామన్నారు.

వినాయక లడ్డూ వేలం



వినాయక లడ్డూను అందజేస్తున్న కమిటీ సభ్యులు

బూర్జ: మండలంలోని అన్నంపేట గ్రామంలో వినాయక లడ్డూ రూ.33 వేలకు వేలం పాటలో నక్క జోగారావు సొంతం చేసుకున్నారు. శుక్రవారం రాత్రి వినాయక ఉత్సవాలు నిర్వహించారు. అన్నసమారాధన ఏర్పాటు చేశారు. కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వరి పంటలో తెగుళ్లపై అప్రమత్తతం



రామచంద్రాపురంలో రైతులకు సూచనలిస్తున్న శాస్త్రవేత్తలు

ఆమదాలవలస రూరల్: వరికి అధిక ఎరువుల వాడకం వల్ల పంటకు తెగుళ్లు వస్తున్నాయని, వాటిపై రైతులు అప్రమత్తంగా ఉండాలని కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని రామచంద్రాపురం, పొన్నాంపేట, సైలాడ గ్రామాల్లో పంట పొలాలను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతులకు పలు సూచనలు అందజేశారు. వరిలో పాముపొడ, ఆకుముడత, తెల్లదోమల ప్రభావాలు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడం వల్ల తెగుళ్ల వ్యాపించే అవకాశం ఉందన్నారు. శాస్త్రవేత్తలు, వ్యవసాయ సిబ్బంది సూచనల మేరకు పురుగుల మందులు పిచకారీ చేయాలన్నారు. ఈ పరిశీలనలో శాస్త్రవేత్తలు ఎస్.నీలవేణి, కిరణ్‌కుమార్, ఏవో ఎం.మోహనరావు, వీఏఏ రోహిత్‌కుమార్, రేణుక పాల్గొన్నారు.

మద్యం సీసాల ధ్వంసం



ఎస్‌ఈబీ కార్యాలయం వద్ద మద్యాన్ని పారబోస్తున్న ఎస్‌ఈబీ సిబ్బంది

పాతపట్నం: పాతపట్నం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్‌ఈబీ) పరిధిలోని పలు కేంద్రాల్లో స్వాధీనం చేసుకున్న మద్యాన్ని శనివారం ధ్వంసం చేశారు. శ్రీకాకుళం అసిస్టెంట్ కమిషనర్ గోపాల్ ఆదేశాల మేరకు సీఐ వై.లక్ష్మునాయుడు ఆధ్వర్యంలో ప్రహరాజపాలెంలోని ఎస్‌ఈబీ స్టేషన్ ఎదుట 42 కేసుల్లో పట్టుబడిన ఒడిశా మద్యం 941 బాటిళ్లు, 98.75 లీటర్ల సారా, 309.5 లీటర్ల బీర్‌లను ఎస్‌ఈబీ సిబ్బంది పారబోశారు. ఎస్ఐ ఎస్‌జీఎల్ దస్తాగిరి, సిబ్బంది పాల్గొన్నారు.

జ్వరంతో విద్యార్థిని మృతి



దొర వర్షిత (ఫైల్)

పాతపట్నం: మండలంలోని లాబర గ్రామానికి చెందిన దొర వర్షిత (13) శ్రీకాకుళం రిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మెళియాపుట్టి కేజీబీవీలో 8వ తరగతి చదువుతుంది. సెప్టెంబర్ 25న జ్వరం రావడంతో ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు తెలియజేశారు. తల్లిదండ్రులు శాంతరావు, వరలక్ష్మి కేజీబీవీకి వెళ్లి కుమార్తెను ఇంటికి తీసుకువచ్చారు. పాతపట్నం సీహెచ్‌సీలో వెళ్లి వైద్యం అందించారు. జ్వరం తగ్గకపోవడంతో సెప్టెంబర్ 28న టెక్కలి జిల్లా ఆస్పత్రికి తీసుకువెళ్లారు. మెరుగైన వైద్యం కోసం సెప్టెంబర్ 30 తేదీ ఉదయం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. రిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందింది. లాబరలో విషాదఛాయలు అలుముకున్నాయి.



కొత్తూరు: బమ్మిడిలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పౌష్టికాహార స్టాల్స్‌ను సందర్శిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



కొత్తూరు: నివగాంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న కురిగాం పీహెచ్‌సీ వైద్య సిబ్బంది



మెళియాపుట్టి: పెద్దలక్ష్మీపురంలో అంగన్‌వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహారాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



సారవకోట: చిన్నకిట్టాలపాడులో వైద్య సేవలు అందిస్తున్న పాతపట్నం సీహెచ్‌సీ, సారవకోట, బొంతు పీహెచ్‌సీ వైద్యులు

ఆరోగ్యమే మహాభాగ్యం..

- గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ఏర్పాటు
- ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు

ప్రజలను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మార్చాలనే తపనతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆమదాలవలస, నరసన్నపేట, పాతపట్నం నియోజకవర్గాల్లోని పలు సచివాలయాల పరిధిలో శనివారం వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఇటీవల ఇంటింటా నిర్వహించిన సర్వే ఆధారంగా ప్రతి ఒక్కరికీ వైద్య పరీక్షలు చేపట్టి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, వైద్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



పొందూరు: తోలాపిలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యురాలు మల్లీశ్వరమ్మ



పాతపట్నం: ఏ.ఎస్.కవిటిలో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఎల్.ఎన్.పేటబొర్రంపేటలో మందులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



మెళియాపుట్టి: పెద్దలక్ష్మీపురం వైద్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



సారవకోట: చిన్నకిట్టాలపాడులో అంగన్‌వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహారం ప్రదర్శన



బూర్జ: డొంకలపర్తలో మాట్లాడుతున్న ఎంపీపీ కర్నేన దీప



పోలాకి: ఉర్జాంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య

జగనన్న ఆరోగ్య సురక్ష విజయవంతం చేయండి



నరసన్నపేట: అధికారులతో సమీక్ష చేస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ, వైద్యాధికారి

నరసన్నపేట: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మండలంలో విజయవంతం చేయాలని నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళి అన్నారు. అక్టోబర్ మూడో తేదీ నుంచి జగనన్న రోగ్య సురక్ష మెడికల్ క్యాంప్‌లు నిర్వహిస్తామన్నారు. సత్యవరంలో మూడో తేదీన నిర్వహించనున్న శిబిరాన్ని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ ప్రారంభిస్తారన్నారు. సత్యవరం సచివాలయం, మండల పరిషత్ కార్యాలయంలో వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. టోకెన్ ఇచ్చిన ప్రతి వ్యక్తికీ స్పెషలిస్టు వైద్యులు తనిఖీలు చేస్తారన్నారు. ఎంపీడీఓ బి.మధుసూదనరావు, తహసీల్దార్ ఎ.సింహాచలం, మాకివలస వైద్యాధికారి శిరీష, నరసన్నపేట పంచాయతీ ఈఓ సింహాద్రినాయుడు, పంచాయతీ వార్డు సభ్యులు ఇప్పిలి నీలం, సీర లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు..

పాతపట్నం: మండలంలోని 18 గ్రామ సచివాలయ పరిధిలో బైదలాపురం, గంగువాడ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో అక్టోబర్ 3 నుంచి 30 వరకు జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ పి.జయంత్ ప్రసాద్ శనివారం తెలిపారు. ఈ నెల 3న బూరగాంలో, 4న పెద్దలోగిడిలో, 5న కొరసవాడలో, 6న తిడ్డిమిలో, 7న పాతపట్నం–1లో, 9న పాతపట్నం–3లో, 10న సీదిలో, 12న గంగువాడలో, 17న బడ్డుమర్రిలో, 18న చంగుడిలో, 19న కాగువాడలో, 20న సింగుపురంలో, 21న పాతపట్నం–2లో, 25న రొంపివలసలో, 26న తీమరలో, 28న తెంబూరులో, 30న ఆర్.ఎల్.పురం గ్రామ సచివాలయంలో వైద్య శిబిరాలు నిర్వహించనున్నామని తెలిపారు.

జగనన్న ఆరోగ్య సురక్ష షెడ్యూల్ విడుదల..

సరుబుజ్జిలి: మండలంలోని 14 గ్రామ సచివాలయాల పరిధిలో అక్టోబర్ 3 నుంచి 18 వరకు జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ పీవీ మురళీమోహన్‌కుమార్ శనివారం ప్రకటనలో వెల్లడించారు. 3న పాలవలసలో, 4న చిగురువలసలో, 5న కొండవలస, మతలబుపేటలో, 7న పెద్దసవలాపురంలో, 9న కొత్తకోటలో, 10న రొట్టవలసలో, 11న షళంత్రిలో, 12న సింధువాడలో, 13న తెలికిపెంటలో, 16న విజయరాంపురంలో, 17న చినకాగితాపల్లిలో, 18న పురుషోత్తపురంలో వైద్య శిబిరాలు ఉంటాయన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం



బసివాడలో సంక్షేమ పథకాల లబ్ధి పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

- నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్
- గడపగడపక మన ప్రభుత్వ కార్యక్రమానికి విశేష స్పందన

జలుమూరు: అభివృద్ధి, సంక్షేమమే వైఎస్సార్‌సీపీ లక్ష్యమని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండలంలోని బసివాడ పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ ఫలాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామాలలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యల పరిష్కారమే ఈ కార్యక్రమ ఉద్దేశమన్నారు. అన్నివర్గాల ప్రయోజనమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. గ్రామంలో సీసీ రోడ్లు, చిన్నదూగాం–బసివాడకు కాలవపై రోడ్డు, శ్మశానానికి దారి, అమ్మవారి గుడికి భక్తులు వెళ్లేందుకు మార్గం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను సర్పంచ్ బుడ్డల శ్రీనివాసరావు కోరారు. దీనిపై ఎమ్మెల్యే స్పందించారు. గడపగడపకు నిధులతో ఈ సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని అధికారులకు ఆదేశించారు.

బియ్యం కార్డు మంజూరుతో ఆనందం..

టీడీపీ ప్రభుత్వంలో రేషన్ కార్డు లేక ఇబ్బందులు పడ్డామని, సీఎం జగన్ అధికారంలో వచ్చిన వెంటనే బియ్యం కార్డు మంజూరు చేశారని గ్రామానికి చెందిన నగరపు సరస్వతి ఆనందం వ్యక్తం చేశారు. దీనివల్ల ప్రభుత్వ పథకాలు పొందేందుకు వీలు పడుతుందన్నారు. స్థానిక నాయకులు పొన్నా రామారావు, సవర రమణయ్య, రంది శిమయ్య, పార్టీ సీఈసీ మెంబరు ధర్మాన పద్మప్రియ, ఎంపీపీ వాన గోపి, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, ఎంపీటీసీ బండి ఎర్రన్న, సచివాలయ కన్వీనర్ ధర్మాన జగన్, పార్టీ నాయకులు తర్ర జీవరత్నం, మూకళ్ల సత్యం, జుత్తు నేతాజీ, పి.విజయ్, కోన దామోదరరావు, ధర్మాన బువాజీ పాల్గొన్నారు.

రైతులకు ఉపయోగపడే పనులు చేయాలి



మాట్లాడుతున్న మండల ప్రత్యేకాహ్వానితుడు సత్యనారాయణ

సరుబుజ్జిలి: రైతులకు ఉపయోగపడే విధంగా ఉపాధి హామీ పనులు చేయాలని మండల ప్రత్యేకాహ్వానితుడు కిల్లి వెంకటగోపాల సత్యనారాయణ తెలిపారు. మండల కేంద్రంలో శనివారం ఉపాధి హామీ సోషల్ ఆడిట్‌కు సంబంధించిన ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా డ్వామా పీడీ జీవి చిట్టిరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావేదికలో డీఆర్పీ పంచాయతీ వారీగా సోషల్ ఆడిట్‌లో సేకరించిన వివరాలను చదివి వినిపించారు. మండలంలో సిటిజన్ సమాచార చార్టులు వెంటనే ఏర్పాటు చేయాలని ఉపాధి సిబ్బందిని ఆదేశించారు. రావివలస గ్రామంలో జగనన్న కాలనీ నిర్మాణాలు జరిగినా మట్టివేయకపోవడం వల్ల కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నట్లు సర్పంచ్ వండాన కృష్ణ పీడీ దృష్టికి తెచ్చారు. రొట్టవలసలో పనులుకు రాని వారు, ఇతర ప్రాంతాల్లో ఉన్నవారికి వేతనాలు నమోదు చేసినట్లు ఆడిట్ ద్వారా గుర్తించామని సభ దృష్టికి తెచ్చారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు సురవరపు నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ శివానందమూర్తి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బెవర మల్లేశ్వరరావు, ఉపాధి హామీ జిల్లా విజిలెన్స్ అధికారి లవరాజు, ఏపీడీ రాధ, ఎంపీడీఓ మురళీమోహకుమార్, ఉపాధి ఏపీఓ బొత్స పార్వతి పాల్గొన్నారు.

చెత్త సేకరణ బుట్టల పంపిణీ



చెత్త సేకరణ బుట్టలను పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సారవకోట: మండలంలోని బుడితి గ్రామంలో జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా మంజూరైన చెత్త సేకరణ బుట్టలను వైఎస్సార్‌సీపీ నాయకులు శనివారం పంపిణీ చేశారు. ప్రతీ ఇంటి నుంచి తడి, పొడి చెత్తను సేకరించేందుకు వీలుగా రెండు బుట్టలను అందజేశారు. అలాగే కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు నక్క తులసీదాస్, నిక్కు రాజశేఖర్, జాడ కార్తీక్, మెండ రామకృష్ణ పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి

నరసన్నపేట: ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తోందని, విద్యా ప్రమాణాలు మరింతగా మెరుగుపడాలని ఎంఈఓలు శాంతారావు, దాలినాయుడు అన్నారు. మండలంలోని పారిశిల్లి పాఠశాలను శనివారం తనిఖీ చేశారు. విద్యార్థుల విద్యాసామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు.

ఆరోగ్య మిత్రపై డీఎంహెచ్‌ఓ ఆగ్రహం

జలుమూరు: లింగాలవలసలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్షలో స్థానిక ఆరోగ్య మిత్ర సింగూరు తిరుపతిరావు పనితీరుపై డీఎంహెచ్‌ఓ బి.మీనాక్షి ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్ స్టాల్స్ ఎందుకు పెట్టలేదని, యాప్ డౌన్‌లోడ్ కూడా చేయకపోవడంపై ఉన్నతాధికారులకు నివేదించనున్నామన్నారు.

నా మట్టి - నా దేశంతో యువతలో చైతన్యం



మట్టి, బియ్యం సేకరిస్తున్న డీసీసీబీ చైర్మన్ రాజేశ్వరరావు

పోలాకి: ప్రధాని మోదీ పిలుపుమేరకు నిర్వహిస్తున్న నామట్టి–నాదేశం కార్యక్రమం ద్వారా యువతలో చైతన్యం రావాలని, తద్వారా జాతీయభావం పెంపొందించుకోవాలని డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు అన్నారు. శనివారం ఆజాదీకా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో కొనసాగింపుగా పోలాకి మండల కేంద్రంలో జరిగిన నామట్టి–నాదేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన వీరుల త్యాగాలకు గుర్తుగా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నప్పుడు అందరూ పాల్గొనాలన్నారు. స్థానిక సర్పంచ్ మజ్జి రమణమ్మ, సచివాలయ సిబ్బంది సమక్షంలో మట్టి, బియ్యం వేర్వేరు కలశాల్లో సేకరించారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశే ప్రభుత్వ ధ్యేయం

- నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



నరసన్నపేట: మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

నరసన్నపేట: రాష్ట్ర ప్రజలందరికీ వైద్యం అందుబాటులోనికి తీసుకువచ్చి ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం అని నరసన్నపేట ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే ప్రభుత్వం వైద్యానికి వేల కోట్లు వెచ్చిస్తోందన్నారు. మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో వసతులను మెరుగుపర్చామన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేసి ప్రతీ పీహెచ్‌సీలో ఇద్దరు డాక్టర్లను నియమించామన్నారు. బడ్జెట్ పెంచి రోగులకు నాణ్యమైన మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా గ్రామాల్లో ఇంటింటికీ వైద్య సౌకర్యం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా గ్రామాల్లో 45 రోజుల పాటు వైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు పూర్తిస్థాయిలో వైద్య పరీక్షలు చేయించి నిపుణులైన వైద్యులతో సూచనలు ఇప్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, నరసన్నపేట, జలుమూరు ఎంపీపీలు ఆరంగి మురళి, వాన గోపి, పోలాకి మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు ముద్దాడ బైరాగినాయుడు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింత రామారావు పాల్గొన్నారు.

తప్పుచేసిన వారికి శిక్ష తప్పదు..

జలుమూరు: తప్పు చేసినవారు ఎంతటివారైనా శిక్ష తప్పదు, చట్టం ముందు అంతా సమానమే అని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. శనివారం బసివాడలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించి అనంతరం విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు తప్పు చేశారు కాబట్టే శిక్ష అనుభవిస్తున్నారన్నారు. ఆయన తనయుడు లోకేశ్ కూడా చట్టం నుంచి తప్పించుకోలేడన్నారు.

రక్తదానం.. ప్రాణదానం



రక్తదానం చేసిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ లత

నరసన్నపేట: ఆరోగ్యవంతులైన యువకులతోపాటు అన్ని వయసుల వారు రక్తదానం చేసి ఇతరుల ప్రాణాలను కాపాడాలని నరసన్నపేట డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి.లత పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం శ్రీకాకుళం ప్రభుత్వ ఆస్పత్రి వైద్యుల పర్యవేక్షణలో రక్తదాన శిబిరం ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించారు. 45 యూనిట్ల రక్తం సేకరించారు. రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. తెలుగు అధ్యాపకులు రవికుమార్ మాట్లాడుతూ రక్తదానం ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓలు అన్నాజీరావు, పూజా భరద్వాజ్, వైస్ ప్రిన్సిపాల్ శాంతి హేమ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

క్లాప్ మిత్రలకు సన్మానం



క్లాప్‌మిత్రలతో కలిసి కాపీ తాగుతున్న అధికారులు

పొందూరు: గ్రామాల్లో పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ నిరంతరం శ్రమిస్తున్న క్లాప్ మిత్ర సేవలు ప్రశంసనీయమని ఎంపీడీఓ సీపాన హరిహరరావు అన్నారు. స్థానిక ఎస్‌డబ్ల్యూపీసీలో శనివారం ఉదయం కాపీ విత్ క్లాప్ మిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. క్లాప్ మిత్రలను ఘనంగా సత్కరించారు. ఈఓపీఆర్డీ సింహాచలం, ఈఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.


అన్నసమారాధన



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

ఆమదాలవలస: స్థానిక లక్ష్మీనగర్ మున్సిపల్ ఐడీఎస్ఎంటీ సముదాయంలో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు, ప్రయాణికులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాలను స్వీకరించారు. కమిటీ సభ్యులు బగాది భాస్కరరావు, కింతలి శ్రీనివాసరావు, యువకులు సహాయం అందజేశారు.

వ్యాసరచన పోటీలకు విశేష స్పందన



ఆమదాలవలస గేట్ పాఠశాలలో వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఆమదాలవలస: సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఆమదాలవలస పట్టణంలోని పలు పాఠశాలల్లో శనివారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీల్లో వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన 1401 మంది విద్యార్థులు పాల్గొన్నారని ఆ సమితి జోనల్ కన్వీనర్ ఎం.జనార్దనరావు తెలిపారు. కళాశాల స్థాయిలో 480 మంది, పాఠశాల స్థాయిలో 921 మంది పాల్గొన్నారన్నారు. కళాశాల, పాఠశాలల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు, మెరిట్ సర్టిఫికెట్స్ అందజేస్తామన్నారు. ఇందులో మెరిట్ వచ్చినవారికి రాష్ట్ర స్థాయిలో కూడా బహుమతులు అందజేస్తామన్నారు. సంస్థ సభ్యులు పాల్గొన్నారు.